వంద రోజుల పని దినాలు కల్పించాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

ఉపాధి హామీలో ప్రతి కూలీకి వంద రోజుల పని దినాలు కల్పించేలా పనులు చేపట్టాలని పి.గన్నవరం క్లస్టర్ ఎపిడి జివికె.మల్లికార్జునరావు పేర్కొన్నారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధి హామీ మేట్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతతో పనులు నిర్వహించాలని సూచించారు. రూ.300 కూలీ గిట్టుబాటు అయ్యేలా పనులు చేపట్టాలన్నారు మండల పరిధిలో 60 మంది ఉపాధిహామీ మేట్లు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు, ఎపిఒ రమేష్ బాబు, జెఇ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

సూచనలిస్తున్న పి.గన్నవరం క్లస్టర్ ఎపిడి

సాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్లో ఆయకట్టు చిట్ట చివరి భూముల వరకు సాగునీటి ఎద్దడి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. సాగునీటి విని యోగాన్ని గరిష్టతరం చేస్తూ వారా బంది, క్రాస్ బండ్ల ఏర్పా టు ద్వారా సవ్యంగా నీరు సరఫరా చేయాలన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జలవనరులు డ్రెయినేజీ, వ్యవసాయ అధికా రులతో సమావేశం నిర్వ హించారు. సాగునీటి ఎద్దడి సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ వ్యవసాయ జల వనరుల శాఖలు కీలక పాత్ర పోషించాలన్నారు. క్షేత్రస్థాయి ఎఇలు, ఎఒలు సమన్వ యంతో సాగునీటి విని యోగాన్ని గరిష్టతరం చేస్తూ వారా బందీ విధానం క్రాస్ బండ్లు వేసి ఆయిల్ ఇంజిన్లతో సాగునీటి సరఫరా చేస్తూ సాగు నీటి ఎద్దడి సమస్యలను అధి గమిం చాలన్నారు .రబీ సీజన్లో ఏప్రిల్ 15 వరకు సాగునీటి సరఫరా పట్ల అప్రమత్తంగా ఉంటూ పంటలను కాపాడుకునే దిశగా రైతాంగానికి తోడ్పా టును అందించాలన్నారు. త్వరలో సీజన్ ముగుస్తుం డటంతో కాలువల ఆయకట్టు చివరి రైతులకు సాగు నీరందించేందుకు వాటర్ మేనేజ్మెంట్ చేసుకోవాలని ఆదేశించారు.రెవెన్యూ, ఇరిగేషన్ సమన్వయం చేసుకుంటూ వారాబంది పకడ్బందీగా నిర్వహిస్తూ ఆఖరి ఎకరం వరకు నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఆర్డిఒలు తమ పరిధిలోని మండలాల వారిగా నీటి ఎద్దడి గ్రామాలు విస్తీర్ణాలు వారిగా నివేదిక రూపొందించి సాగునీరు సమృద్ధిగా అందేలా వారానికి రెండు పర్యాయాలు పర్యవేక్షించాలని సూచించారు. లేనిపక్షంలో పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. రాజోలు మండలంలో సుమారు 70 ఎకరాలు, అమలాపురం మండలంలో 96 ఎకరాలు, ఉప్పలగుప్తం మండలంలో 100 ఎకరాలు, అల్లవరంలో 80 ఎకరాలు, మామిడి కుదు రులో 100 ఎకరాలు, అంబాజీపేట చివరి ఆయకట్టులో 100 ఎకరాలకు నీటి ఎద్దడి సమస్య ఉన్నట్లు ఆయన తెలిపారు. వీటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సాగు నీటిని తప్పనిసరిగా సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ సమావే శంలో జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, ఆర్డిఒలు దేవర కొండ అఖిల, కె.మాధవి, పి.శ్రీకర్, జలవనరులు, వ్యవసాయ శాఖ, డ్రెయినేజీ విభాగం ఇంజ నీర్లు తదితరులు పాల్గొన్నారు.

వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

జల భద్రతతోనే భవిత సురక్షితం

మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారమని,జల భద్రత తోనే భవిత సురక్షితమని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ జల దినోత్సవాన్ని నాబార్డ్ కోనసీమ జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల సంరక్షణపై దిశా నిర్దేశం చేస్తూ భవిష్యత్తులో ఎదుర్కొనబోయే నీటి యాజమాన్య సవాళ్లను గురించి ప్రస్తావించారు. తదనుగుణంగా శాస్త్రవేత్తలు, అధికారులు, సంబంధిత సంస్థలు సంయుక్త ప్రణాళికలు రచించుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నీటి ప్రాముఖ్యత, సరఫరా, పరిరక్షణ అవసరాన్ని గుర్తు చేసుకోవడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలనేది ప్రధాన లక్ష్యమన్నారు. 2025 ప్రపంచ జల దినోత్సవాన్ని హిమానీనదాల సంరక్షణ, మంచినీటి వనరుల రక్షణ, వాతావరణ మార్పుల ప్రభావాన్ని అరికట్టే చర్యలపై చర్చించేందుకు ఉద్దేశించారన్నారు మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి వనరుల పరిరక్షణ అనే అంశంపై జరిగిన ఈ సదస్సు లో జాతీయ జల సంస్థకు చెందిన శాస్త్రవేత్త వై.శివప్రసాద్ పాల్గొని తమ పరిశోధనా అంశాలను సదస్సుకు హాజరైన వివిధ శాఖల అధికారులతో పంచుకున్నారు. జిల్లా అటవీ అధికారి ఎంవి.ప్రసాదరావు పాల్గొని ప్రసంగిస్తూ, కోనసీమ జిల్లాలో తీర ప్రాంత కొత్త మడ అడవుల పరిరక్షణ, ఉప్పు నీటి ప్రవాహాలతో ముప్పు తదితర అంశాల పై చర్చించారు. సముద్ర తీరం వెంబడి ఉన్న మడ అడవుల సంరక్షణ ద్వారా తీర ప్రాంత ప్రజానీకం సంరక్షింపబడుతున్నారని అదే విధంగా మత్స్య సంపద అభివృద్ధి ఈ అడవులు దోహద పడుతున్నాయన్నారు. జీవవైవిధ్యం సమతుల్యత, జీవనోపాదులు పెంపుదలకు సహజ వనరుల బలోపేతానికి మడ అడవులు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో వాతావరణంలో మార్పులు, జల వనరులపై దాని ప్రభావం సవాళ్లు ఎదుర్కొనాల్సిన అంశాలపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. జాతీయ జల సంస్థకు చెందిన శాస్త్రవేత్త శివప్రసాద్ పెరుగుతున్న వాతావరణ మార్పుల వలన గోదావరి డెల్టా భూగర్భ జలవనరులలో పెరుగుతున్న సాలైనిటీ ఇతర మార్పులను నిశితంగా వివరించారు. నాబార్డ్ డిడిఎం డాక్టర్ వై.యస్. నాయుడు తన ప్రెసెంటేషన్ ద్వారా వాతావరణ మార్పులకు సంబంధించి నాబార్డ్ ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రాజెక్టులు ఏర్పాటు చేయడంతో పాటుగా కాట్రేనికోన ప్రాంతంలో ఎండు చేపల తయారీ కొరకు సోలార్ డ్రైయర్స్ కొరకు నాబార్డ్ ద్వారా యూనిట్లు ప్రతిపాదించామన్నారు. వాతావరణ మార్పుల చర్యలపై అవగాహన సదస్సుకు విచ్చేసిన అధికారులు, శాస్త్ర వేత్తలు, ఎన్‌జిఒ తదితర చమురు సహజ వాయువు సంస్థల ప్రతినిధులు లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఉమ్మడిగా చర్చించారు. ఈ కార్య క్రమంలో ఎల్‌డిఎం కేశవ వర్మ, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ పట్ల అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

సమాజాన్ని పీడిస్తున్న కేన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్యాన్సర్ వ్యాధి బాధితులు, సహాయకులుతో మంత్రి సుభాష్ తన కార్యాలయంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేన్సర్ వ్యాధి పట్ల ఎవరు భయపడవద్దని, మనోధైర్యంతో వ్యాధిని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. వ్యాధి తీవ్రతను బట్టి మెరుగైన వైద్య సేవలు, అవసరమైన మందులు గుంటూరులోని ఒక ప్రయివేటు ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందేలా ఇప్పటికే వైద్యులతో మాట్లాడామని, బాధితులు ముందుకొస్తే ఉచితంగా వైద్యం, మందులు అందిస్తామన్నారు. డాక్టర్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఏటా కేన్సర్ తో 70 వేలమంది చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు మామోగ్రఫి, పాప్ స్మియర్ పరీక్షలు, పురుషులు కొలనోస్కోపీ పరీక్షలు ముందుగా చేయించుకుని కేన్సర్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 8 నుంచి 14 సంవత్సరాల మధ్య ఉన్న అమ్మాయిలు సర్వావాక్ వ్యాక్సిన్ ముందస్తుగా తీసుకుంటే కేన్సర్‌ను రాకుండా అడ్డుకోవచ్చు అన్నారు. నిరంతరంగా దగ్గు, శ్వాస ఆడక పోవడం, బరువు తగ్గడం, అలసట, గడ్డలు, మల మూత్రాలలో రక్తం పడడం, నోటిలో పుండ్లు, తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని వద్దకు వెళ్లాలని సూచించారు. మంచి ఆహారపు అలవాట్లు, రోజువారి వ్యాయామం, ఒత్తిడి లేని జీవితం అలవర్చుకోవడం ద్వారా కేన్సర్ వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చు అన్నారు. మంత్రి సుభాష్ క్యాన్సర్ బాధితులకు, నిరుపేదలకు సహాయపడాలనే కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితులతో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

పారిశుధ్య పనులను పరిశీలించిన డిపిఒ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని శనివారం పెదపళ్లలో ఆమె పారిశుధ్య పనులను జిల్లా పంచాయతీరాజ్ అధికారిణి బి.శాంతలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుపైనా చర్చించారు. అనంతరం గ్రామంలో పరి సరాల పరిశుభ్రతను పరిశీలిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పల్లెల్లో తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వంటి వ్యర్థాల సేకరణ సక్రమంగా జరగాలని అన్నారు. వ్యర్థాల నిర్వహణ అర్థవంతంగా జరిగినప్పుడే పల్లెలు స్వచ్ఛతకు నెలవుగా మారతాయన్నారు. పంచాయతీకి మంచి గుర్తింపు వస్తుందని ఆమె సూచించారు. అలాగే గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించి, ఇలాంటి ఆదర్శ కార్యక్రమాలు వేసవి తాప నివృత్తికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ.రాజు, కార్యదర్శి వి.వేణి, సర్పంచ్ ఏడిద సత్యశ్రీ, టిడిపి సీనియర్ నేత సలాది నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి సభ్యుడు మెహెర్ ప్రసాద్, పంచాయతీ, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పెదపళ్లలో పారిశుధ్య నిర్వహణను తనిఖీ చేస్తున్న డిపిఒ శాంతలక్ష్మి

సెమిస్టర్ ఫలితాల్లో మోడరన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఐదవ సెమిస్టరు ఫలితాల్లో రామచంద్రపురం పట్టణం లయన్ జివి.రావు మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బిఎస్‌సి విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించి యూనివర్సిటీ టాపర్లగా నిలిచారు. ఈ ఫలితాల్లో 28 మంది విద్యార్థులు 9 నుంచి 9.8 గ్రేడ్ పాయింట్స్ సాధించడం విశేషం. ఈ సందర్భంగా శనివారం విద్యార్థులతో మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు మాట్లాడారు. తమ విద్యార్థులు 28 మంది ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఐదవ సెమిస్టరు ఫలితాల్లో ఈ ఘనత సాధించి యూనివర్సిటీ టాపర్స్ గా నిలవడం అభినందనీయమైన విషయం అని అన్నారు. అభినందన సభలో తమ విద్యార్థులు వివిధ రాష్ట్రాల్లో ఇంటర్న్ షిప్, పీజీ కోర్సులు అధ్యయనం చేస్తున్నారని అన్నారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రణాళికబద్ధమైన షెడ్యూల్, అత్యుత్తమ బోధన తమ విద్యార్థులు టాపర్లగా నిలవడానికి దోహదం చేశాయని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టాపర్లను మోడరన్ డిగ్రీ కాలేజ్ అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి, అధ్యాపక బ'ందం అభినందించారు.

విద్యార్థులతో మోడరన్ అధినేత లయన్ జీవి రావు

శాస్త్ర సాంకేతికతకు విజ్ఞాన యాత్రలు దోహదం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విద్యార్థులు శాస్త్ర సాంకేతికతను పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు విజ్ఞాన యాత్రలు దోహదం చేస్తాయని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రమణ్యం అన్నారు. విజ్ఞాన యాత్రలో భాగంగా భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ (తిరుపతి ఐఐటి)ను శనివారం విద్యార్థుల బృందం సందర్శించింది. ఈ బృందానికి ప్రొఫెసర్ మహేష్ కుమార్ ప్రస్తుత విద్యావిధానంలో సైన్స్ ఆవశ్యకతను వివరించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర జూలాజికల్ పార్క్ లో ఉన్న బెంగాల్ టైగర్, తెల్లపులి, నెమలి, దుప్పులు, జింకలు, ఇతర పక్షి,జంతు జాతుల జీవన శైలి,ఆహారపు అలవాట్లు పై విద్యార్థులకు అగాహన కల్పించారు. అంతేకాకుండా లేజర్ లైట్ షో ద్వారా సైన్స్ ఆవిష్కరణలో పాటిస్తున్న నూతన పద్ధతులను వివరించారు. విద్యార్థులు ఆసక్తితో వీటిని తిలకించారు.ఈ యాత్రలో అకడమిక్ మానటరింగ్ అధికారి రాంబాబు, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి ఐఐటీ వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఘనంగా ఎంపి హరీష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అమలాపురం ఎంపి గంటి హరీష్ మాదుర్ పుట్టినరోజు వేడుకలు శనివారం ముమ్మిడివరం లో ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో శనివారం అశోక్ సేన ఆధ్వర్యంలో ఎంపీ హరీష్ పుట్టినరోజును పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్, పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ వైద్యురాలు శృతి, టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి గోపి, బూరుగు కళ్యాణ్, జాగు సత్తిబాబు, కాకర కిషోర్, చెల్లూరి శ్యామ్, బొక్కా అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

రక్షణ చట్టాలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ఉండూరు గ్రామంలో శనివారం బాలికల రక్షణ కోసం రూపొందించిన చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 13వ అదనపు జిల్లా జడ్జి ఎం.శంకరరావు పోక్సో చట్టాలపై, మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. 2012లో ఈ చట్టం చేశారని 12 సంవత్సరాల లోపు బాల బాలికలపై లైంగిక వేధింపులకు జరిగినట్లయితే పోక్సో చట్టం ద్వారా జీవిత ఖైదు విధిస్తారన్నారు. కార్యక్రమంలో రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, పలివెల సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ దోమలపాటి సత్యనారాయణ. సన్నపు కుమారస్వామి, బండి శ్రీనివాస దుల్ల సత్యనారాయణ చింతపల్లి శ్రీను, ద్రాక్షారం ఎస్ఐ లక్ష్మణరావు, పారా లీగల్ వాలంటీర్లు, ఈవోపీఆర్డి , సెలెట్ రాజు సెక్రటరీ సచివాలయ సిబ్బంది విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

అవగాహనా సదస్సులో పోక్సో చట్టంపై మాట్లాడుతున్న జడ్జి శంకరరావు

వెంకన్న ఆలయానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కోనసీమ తిరుమల గ పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. వేకువజామున స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం యాత్రికులకు దర్శనాలు కల్పించారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచి యాత్రికులు స్వామివారి దర్శనం కోసం క్యూ లైన్ లో వేచి ఉన్నారు రాత్రి 9 గంటల వరకు యాత్రికుల రద్దీ కొనసాగింది. ఏడు ప్రదర్శనలు చేసే యాత్రికులతో ఆలయం మాడవీధులు నిండిపోయాయి. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ డిసి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస పర్యవేక్షించారు. క్యూలైన్లో యాత్రికులకు మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఎండ వేడికి తట్టుకునేలాగా శీతల యంత్రాలను ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ సిహెచ్. విద్యాసాగర్, ఎస్ఐ ఎస్.రాము ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళీమోహన్ ఆలయాన్ని సందర్శించారు. యాత్రికులకు ప్రసాద వితరణ, భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించారు.

ఆలయ మాడ వీధులలో ప్రదక్షిణలు చేస్తున్న యాత్రికులు

కార్టూ'నిజం'



కవితా పోటీల్లో విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి - మండపేట

ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కవితా పోటీలలో పలువురు విజేతలుగా నిలి చారు. శనివారం వీరికి పలువురు ప్రముఖులు అభినం దనలు తెలిపారు. అభ్యుదయ రచయితల సంఘం జిల్లా శాఖ, సంగమం సాంస్కృతిక వేదిక ఎపి శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయి కవితా పోటీలు ఇటీవల నిర్వహించారు. పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన కాకినాడకు చెందిన కవి, సాహితీ వేత్త ఆర్‌వివి.రాజా, ద్వితీయ బహుమతి పొందిన కవి, సాంఘిక సేవా కార్యకర్త బొమ్మ కంటి విజయ్‌మోహన్, తృతీయ బహుమతి పొందిన కవయిత్రి, రచయిత్రి గరిమెళ్ళ లక్ష్మీలను సాహితీ తరంగిణి కార్యవర్గ సభ్యులు సవితాల సుబ్రహ్మణ్యం, సాహితీ స్రవంతి కార్యవర్గ సభ్యులు బండారు రాము, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి గండి స్వామి ప్రసాద్ తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ రంగంలో ఉపాధ్యాయులుగా సేవలందిస్తూ సమాజ హితమే సాహిత్య లక్ష్యంగా రచనలు చేస్తున్న రాజా, విజయమోహన్, శ్రీలక్ష్మి సమాజ హితానికి పాటుపడే మంచి రచనలు చేయాలన్నారు. మాతృభాషాభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా వారు కోరారు.

విజేతలకు అభినందనలు తెలియజేస్తున్న నిర్వాహకులు

సిఎం సహాయనిధి చెక్కుల అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

బాధితులకు శనివారం సిఎం సహాయనిధి చెక్కులన ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అందజేశారు. వైద్య ఖర్చుల రీయింబర్స్ నిమిత్తం దరఖాస్తు చేసుకున్న మండలంలోని చెముడు లంకకు చెందినదూలం శ్రీనివాస్ పెద్దబ్బులుకు రూ. 32,841, జొన్నాడకు చెందిన గరగ సీతామహాలక్ష్మికి రూ. 40,600 ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను వాడపాలెం టిడిపి కార్యాలయంలో కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు చేతుల మీదుగా పంపిణీ చేశారని మండల టిడిపి వాణిజ్య విభాగ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకటరత్నం, జనసేన నేత నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, టిడిపి నేతలు తాడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు కొత్తపల్లి రామకృష్ణ, కూటమి నాయకులు నాగిరెడ్డి సత్యానందం, సిరంగుల సతీష్, గుండుమల్ల రాంబాబు, ఉంగరాల బాబులు, రాయుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌కు చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ బండారు

అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ బాధితులకు అవసరమైన మందులు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, సెలైన్లు అందుబాటులో ఉంచుకోవాలని ఎంపిపి అంబటి భవాని సూచించారు. మండలంలోని వెల్ల, ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను గ్రామస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని హాస్పటల్లో నార్మల్ డెలివరీలు జరిగేటట్లు ప్రోత్సహించాలని పగలు ఉష్ణోగ్రతలు పెరుగుట వలన వడదెబ్బ బాధితులకు ఓఆర్‌ఎస్ పాకెట్లు, మంచినీరు అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్‌ల్లో అందుబాటు లో ఉంచాలని తెలిపారు. అదేవిధంగా ద్రాక్షారామంలో మెండు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.14 లక్షలతో అదనపు గదుల నిర్మాణాన్ని ఆమె ప్రశంసించారు. ఈ సమావేశంలో వెల్ల సర్పంచ్ వీరబోయిన సూరిబాబు, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, వేలంపాలెం సర్పంచ్ టేకుమూడి సుజాత, పిల్లి అచల రాజేశ్వరిబాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ వివి.లక్ష్మీప్రసన్న, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ ఎన్.ప్రశాంతి, డాక్టర్ టి.సందీప్ నాయుడు, మండల ఎఒ సుబ్రహ్మణ్యం, వీరవేణి సిహెచ్‌ఒ సూపర్‌వైజర్లు ఎన్.గంగాధరరావు, జి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపిపి అంబటి భవాని, వైద్యులు

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కడియం

కడియం - ద్వారపూడి రైల్వే స్టేషన్ మధ్య సుమారు 50 ఏళ్ల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ లోవరాజు తెలిపారు. మృతుడు లైట్ గ్రీన్ రంగు నెట్ బనియన్, గ్రే కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, మృతుని ముఖంపై పుర్రెగా గాయాలను ఉన్నాయని తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు 9440627551, 9491444022 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

ప్రజాశక్తి - రాజోలు

సోంపల్లి ఇసుకర్యాంపు పై శనివారం మైనింగ్ అధికారులు దాడిచేసి ఇసుక రవాణా చేస్తున్న 13 ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలిస్ స్టేషన్ కు తరలించారు. ఇసుక ర్యాంప్ కు ఎటువంటి అనుమతులు లేని కారణంగా గనులు భూగర్భ శాఖ అధికారి వంశీధర్ రెడ్డి ఆదేశాల మేరకు దాడులు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు మైనింగ్ ఆర్ఐ సుజాత తెలిపారు.

పోక్సో కేసులో యువకుడు అరెస్ట్

ప్రజాశక్తి-గోపాలపురం

ఒక బాలిక అదృశ్యం కేసులో ఒక వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.సతీష్ కుమార్ శనివారం తెలిపారు. అదృశ్యమైన బాలికను గాలించి గుర్తించామని, ఈ కేసులో మండలంలోని గుడ్డిగూడెంకు చెందిన నిందితుడు పెదపాటి రాజేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

ఇసుక నిల్వలపై విజిలెన్స్ ఆరా

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని గంగోలులో ఇసుక నిల్వలప తనిఖీలు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. శనివారం గంగోలు గ్రామ పంచాయతీలో ఎనిమిది లారీల ఇసుక ఉన్నట్లు గుర్తించిన అధికారులు వాటిలో ఆరు లారీలకు సంబంధించిన బిల్లులో ఉండగా మరో రెండు లారీలు సంబంధించిన బిల్లు లేకపోవడంతో సాయంత్రం లోపు బిల్లులు అందజేయాలని, అప్పటివరకు ఇసుకను పర్యవేక్షించాలని విఆర్ఒను ఆదేశించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మైనింగ్ జియాలజీ టెక్నికల్ అసిస్టెంట్ శైలజ, విఆర్ఒ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

ఆందోళనకు దిగిన స్థానికులు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామంలో జాతీయ రహదారి మరమ్మతుల పనుల్లో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ దోనాదుల కృష్ణారెడ్డి(52) లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. హైవే సిబ్బంది నిర్లక్ష్యంతోనే అతను మృతి చెందాడంటూ స్థానికులు రహదారిపై ఆందోళనకు దిగారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి.. నేషనల్ హైవే మరమ్మతుల పనుల్లో హైవే అథారిటీ మెయింటినెన్స వ్యాన్‌పై గండేపల్లికి చెందిన డ్రైవర్ కృష్ణారెడ్డి విధులు నిర్వర్తిసున్నాడు. శనివారం ఉదయం జాతీయ రహదారిపై వ్యాను నిలుపుదల చేసి, వెనుక ఉన్న హెచ్చరిక స్తంభాలను నిలబెట్టే క్రమంలో వైజాగ్ వైపు నుంచి వస్తున్న లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. హైవే సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ స్థానికులు ఆందోళన చేపట్టారు. దీంతో నేషనల్ హైవే అధికారులు తగు న్యాయం చేస్తామంటూ హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. మృతదేహాన్ని పెద్దాపురం ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

ప్రజాశక్తి - కాజులూరు

విద్యుత్ షాక్‌కు ఒక మహిళ మృతి చెందారు. స్థానికులు చెప్పిన వివరాలు ప్రకారం.. కరప మండలంలోని వేలంగికి చెందిన పెంకే వీరమణి కాజులూరు మండలం ఆర్యవటం బొక్క వారి పేటలో తన కుమార్తె వద్దకు వచ్చింది. ఇంటి నిర్మాణం పనిలో వీరమణికి విద్యుత్తు వైర్లు తగలడంతో కిందపడిపోయింది. ఆమె రక్షించే క్రమంలో కుమార్తె సత్యవతి ఆమెను పట్టుకుంది. ఈ క్రమంలో ఇద్దరు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. వెంటనే ఇద్దరిని ఆసుపత్రికి తరలించే క్రమంలో సత్యవతి మార్గమధ్యలో మృతి చెందిందవి. వీరమణి స్వల్ప గాయాలతో బయటపడింది. దీనిపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని గొల్లపాలెం పోలీసులు తెలిపారు

మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

వివిధ కారణాలతో .పలువురు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం పరామర్శించారు.మండలంలోని నెలపర్తిపాడు గ్రామంలో టిడిపి నాయకులు వల్లూరి సురేష్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం పరామర్శించారు. కూటమి పార్టీ విజయం కోసం సురేష్ అవిశ్రాంతంగా కషి చేశారని ఆయన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఇలాంటి కష్ట కాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్పు చెప్పారు. సురేష్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. అనంతరం వెల్ల గ్రామంలో ఇటీవల మరణించిన ఆకుల విజయలక్ష్మి కుటుంబ సభ్యులను, కె. గంగవరం మండలం దంగేరు గ్రామంలో ఇటీవల చనిపోయిన చెందిన ఓబులేని చిట్టమ్మ కుటుంబ సభ్యులను, అదే గ్రామంలో మరణించిన పోలిశెట్టి వెంకటాంబ (చిట్టితల్లి) కుటుంబ సభ్యులను, మంత్రి పరామర్శించి ఓదార్చారు. ఉండూరు గ్రామంలో ఇటీవల మరణించిన చిగురుపాటి తాతరాజు కుటుంబ సభ్యులను మంత్రి సుభాష్ పరామర్శించిన వారిలో ఉన్నారు. మంత్రి వెంట కూటమి నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

పలువురికి జగ్గిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురంలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న పలువురుని మాజీ ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి శనివారం పరామర్శించారు. ఈయన వెంట నాయకులు చిలుకూరి రామకష్ణంరాజు, ముదునూరి కష్ణంరాజు, వేగేసిన గోపాల రాజు, గొట్టుముక్కల గోపి, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

ఎండలతో జనం అవస్థలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతుండటంతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. వారం రోజులుగా సరాసరి 38 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వడగాల్పులు నానాటికి అధికమవటంతో ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. భానుని ధాటికి ఉదయం 9 గంటల నుంచి ఎండ తీవ్రత అధికమవుతోంది. దీంతో మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల వరకూ జిల్లాలో అనేక ప్రధాన కూడళ్లు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. స్వచ్ఛంద సంస్థలు, నగరపాలికలు ఏర్పాటు చేసిన చలివేంద్రాలతో ఊరట లభిస్తోంది. ప్రయాణికులు దాహార్తిని తీర్చుకునేందుకు దోహద పడుతున్నాయి. మరో వైపు విద్యుత్ కోతలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. విద్యుత్ వినియోగం జిల్లాలో 21 మిలియన్ యూనిట్లకు చేరటంతో అప్రకటిత విద్యుత్ కోతలు అనివార్యంగా మారాయి. విద్యుత్ అంతరాయంతో ప్రజలు సతమతమవుతున్నారు.

కాల్వల ఆధునీకరణకు గ్రహణం

రబీ సాగుకు నీటి ఎద్దడి వెంటాడుతూనే ఉంది. గోదావరిలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ కాల్వల ఆధునీకరణ నోచుకోకపోవటంతో సజావుగా నీరు పారే అవకాశం లేకపోయింది. దీంతో శివారు భూములకు నీరు చేరటం లేదు. కాల్వల ఆధునీకరణకు గత ప్రభుత్వ హయాంలో అంచనాలు రూపొందించినప్పటికీ ఆచరణలో పనులు ప్రారంభం కాలేదు. తాజాగా అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వం సైతం తాజాగా సర్వే చేపట్టి మమ అనిపించింది. సర్వేకు అనుమతి లభించినా ఆధునీకరణకు మరింత కాల వ్యవధి తప్పదనే సంకేతాలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా ప్రతి ఏటా వేసవి పనులు నిర్వహించి కాల్వలలో తూడు కాట తొలగింపు, గోదావరిలో డ్రెడ్జింగ్ పనులకు సైతం ఇప్పటికీ గ్రీన్ సిగ్నల్ లభించలేదు. ఈ నేపథ్యంలో నూతన ప్రభుత్వమైనా పంట కాల్వల పూడిక తీత పనులు చేస్తారా.? లేదా అనే సందేహం వెంటాడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా త్వరితగతిన చర్యలు చేపట్టడంతో పాటు ఈ వేసవిలో కాల్వల ఆధునీకరణ చేపట్టాలని రైతాంగం కోరుతోంది.

దయనీయంగా కలవరం

గోపాలపురంలో డయేరియా విజృంభించటంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. తాగునీటి సరఫరాపై అధికారుల నిర్లక్ష్యం తాజా ఘటనతో మరోసారి తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి పర్యటించటంతో సానుకూల పరిస్థితులు నెలకొన్నాయి. ఎట్టకేలకు పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. మరోవైపు వాతావరణ పరిస్థితులు మారటంతో ఆరోగ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జ్వర పీడితుల సంఖ్య క్రమంగా పెరగటంతో ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రులలో ఓపీల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాలు నేతి బీర చందంగా మారాయి. బ్లడ్ టెస్ట్ లు మొదలుకుని వివిధ రకాల పరీక్షలు, మందులు ప్రభుత్వ ఆస్పత్రులలో అందుబాటులో లేవు. దీంతో రోగుల జేబులకు చిల్లు పడుతోందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

బలభద్రపురంలో ఆరోగ్య సర్వేకు సమాయత్తం

బలభద్రపురంలో కేన్సర్ లక్షణాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం సర్వే చేపట్టేందుకు సమాయత్తమైంది. స్థానికంగా ఏర్పాటు చేసిన ఓ భారీ పరిశ్రమ కారణంగా ప్రజలు అనారోగ్య భారిన పడుతున్నారంటూ గత కొన్ని రోజులుగా ప్రజలు ఆందోళన చేస్తున్న విషయం విదితమే. తాజాగా జరుగుతున్న అసెంబ్లీలో సైతం ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రస్తావించడంతో ఎట్టకేలకు చలనం వచ్చింది. ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యులతో పాటు 98 మంది వైద్య సిబ్బంది ఈ సర్వేలో పాల్గొని ఇంటింటికీ పర్యటిస్తామంటూ ప్రకటించటంతో కొంత ఊరట లభించనుంది.

చేతివృత్తులను ప్రోత్సహించేందుకే ఆదరణ-3

ప్రజాశక్తి - కాకినాడ

చేతి వృత్తులను ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆదరణ-3 పథకాన్ని ప్రారంభిస్తుందని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో బిసి సంఘాల నేతలతో సమావేశం జరిగింది. అనంతరం కలెక్టర్ మీడియా సమావేశంలో ఆ సమావేశం వివరాలను వెల్లడించారు. ఆదరణ-3 పథకానికి రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. తద్వారా బిసి సామాజికవర్గంలో చేతి వృత్తులు చేసుకునే వారి ఆర్థిక బలోపేతానికి అవసరమైన సూచనలు, సలహాలను ఆయా బిసి సంఘాల నాయకుల నుంచి స్వీకరించినట్లు తెలిపారు. వెనకబడిన తరగతుల సేవా సంఘ సంస్థ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ ఆదరణ-3 పథకంలో నూతనంగా సాంకేతికలను జోడించే విధంగా చేతి వృత్తులను ప్రోత్సహి స్తామని చెప్పారు. ఎంఎల్ఎలు నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు, ఎంఎల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ బిసిల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారు. ఈనెల 24వ తేదీన కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని, ఈ మేళా ద్వారా 3,269 పోస్టుల ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. వీటిలో ఇంట్లో ఉండి పనిచేసుకునే ఉద్యోగాలు కూడా కల్పిస్తున్నట్లు చెప్పారు. దీనికి వివిధ అంతర్జాతీయ స్థాయి కంపెనీలు హాజరవుతున్నట్లు తెలిపారు. పీజీ, డిగ్రీ, ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు ఈ జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని కలెక్టర్ కోరారు. అలాగే రానున్న వేసవిలో ఏర్పాటు చేయనున్న చలి వేంద్రాలకు దాతలు ఎవరైనా సహకరిస్తే తెలియ జేయాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం ఆదరణ-3 పథకానికి సంబంధించిన వివరాలను వెనకబడిన తరగతుల సేవా సంఘం మేనేజింగ్ డైరెక్టర్ ఎ.మల్లి కార్జున వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హెచ్ఎస్.భావన, వికాస పీడీ కె.లచ్చారావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగ మేళా గోడపత్రికను ఆవిష్కరించారు.

ఆత్మ రక్షణపై మెళకువలను వివరిస్తున్న ఎస్ఐ జానీ బాషా

విద్యార్థులకు కరాటేలో శిక్షణ

ప్రజాశక్తి - కె.గంగవరం

చిన్నారులు, విద్యార్థినులు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు పై ఆత్మస్థైరం నింపేందుకు కె.గంగవరం పోలీసులు కరాటే మాస్టర్ తో శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జానీ బాషా మాట్లాడుతూ ఆడపిల్లల భద్రతకు సంబంధించి సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ లో భాగంగా అవగాహన కార్యక్రమం కె.గంగవరంలో నిర్వహించామన్నారు. అందులో భాగంగా కరాటే మాస్టర్‌తో ఆడపిల్లలు వాళ్ళ భద్రతను ఏ విధంగా చూసుకోవాలో ఎటువంటి పరిస్థితుల్లో ఏ విధంగా మసలుకోవాలో అనే అంశాలపై శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. దీనితోపాటుగా చిన్నారులు మహిళలపై లైంగిక వేధింపులపై ఉన్న పోక్సో చట్టాలపై అవగాహన కల్పించమన్నారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

శిక్షణ పూర్తి చేసుకున్న అంగన్‌వాడీ వర్కర్లు

అంగన్‌వాడీలకు ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

అంగన్‌వాడీ సెంటర్లలో చిన్నారులకు అందించే పోషకాహారం పై మూడు రోజులపాటు రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు అయిన శిక్షణ కార్యక్రమం శనివారంతో పూర్తయింది. అంగన్‌వాడీ టీచర్లకు ఆరేళ్ల పిల్లల వరకు అందించే పోషకాహారం విద్య పట్ల ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారని సిడిపిఒ వరాహలక్ష్మి తెలిపారు. చిన్నారులకు సరైన పోషకాహారం అందించడం వల్ల వారి మానసిక వికాసం పెరుగుతుందన్నారు. అంగన్‌వాడీ సెంటర్లను ప్రీస్కూల్ గా మారుస్తున్న సమయంలో ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఎం.దుర్గమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లకు ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమం వల్ల అంశాలు నేర్చుకున్నామన్నారు. వీటిని అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు అందించే పోషకాహారం, వారికి ఏ విధంగా బోధన చేయాలనే విషయాలు అవగాహన అయ్యాయని ఈ మూడు రోజుల శిక్షణ ఉపయోగకరంగా ఉందని వివరించారు. శిక్షణ సమయంలో భోజన కార్యక్రమాలు సిడిపిఒ ఏర్పాటు చేశారన్నారు. .

వేతనాల పెంపుపై హర్షం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న 947 మంది మిల్క్ బాయిలర్స్ అందరికి రూ.10 వేలు నుంచి రూ.18 వేలకు జీతాలు పెంపుదలపై సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. గవర్నర్ కైలాస్‌నాథన్, ముఖ్యమంత్రి రంగస్వామి, విద్యాశాఖ మంత్రి నమ్మశివాయం, ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, యూనియన్ నాయకులు మారన్, విద్యాశాఖ అధికారులకు లకు యానాం మిల్క్ బాయిలర్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

హజ్ యాత్రికులకు వసతి కల్పించాలి

ప్రజాశక్తి - మండపేట

హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కోసం గన్నవరం విమానాశ్రయంలో ఎంబార్ కేషన్(ప్రత్యేక హజ్ శిబిరాలు) ఏర్పాటు చేయాలని టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మౌలానా కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ హజ్ యాత్రికులు హజ్ యాత్ర చేయడానికి విజయవాడ నుండి సౌకర్యంగా ఉంటుందన్నారు. మన రాష్ట్రం నుంచి వెళ్లే వారికి ఎంబార్ కేషన్ వసతిని తీసివేయడం ముస్లింలకు అన్యాయం చేసినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్రం ప్రభుత్వం, మన రాష్ట్రానికి చెందిన కేంద్ర పౌర విమాన సహాయశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించి ఎంబార్ కేషన్ వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్రం పునరాలోచన చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా చేపట్టిన వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

PASSPORT MISSING

I, Gonnabathula Bhagya Lakshmi, W/o Nanda Kishore, Resident of D.No.12-5-21, Raipet, Nidadavole Town, Nidadavole Mandal, E.G.Dist., AP. I have Lost my Son **Joshik Ram**'s **Passport No: U0068195** on Date **10.03.2025.** Misplaced while Travelling From My mother's home town Tadepalligudem to my home at Nidadavole. If anyone found please **Contact : 99596 21269.**

PASSPORT MISSING

I, Gonnabathula Bhagya Lakshmi, W/o Nanda Kishore, Resident of D.No.12-5-21, Raipet, Nidadavole Town, Nidadavole Mandal, E.G.Dist., AP. I have Lost my Daughter **Srikari Manvi's Passport No: S3805171** on Date **10.03.2025.** Misplaced while Travelling From My mother's home town Tadepalligudem to my home at Nidadavole. If anyone found please **Contact : 99596 21269.**



వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న హేమ

యూనివర్సిటీ టాపర్‌కు అభినందనలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

వైద్యశాస్త్రానికి సంబంధించి పిజి పరీక్షలలో అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ కరాటం హేమ విజిత విశాఖపట్నం గీతం యూనివర్సిటీ టాపర్‌గా నిలిచింది. ఈ విషయాన్ని ఆమె తండ్రి శ్రీ వెంకటేశ్వర డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల కరస్పాండెంట్ కెవిఆర్ఎన్. నరసింహారావు శనివారం తెలిపారు. ఆమెకు యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రంతో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అభినందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హేమ విజిత ను శ్రీ వెంకటేశ్వర కళాశాల ప్రిన్సిపల్ కె.మనోహర్, సేవ రత్న కరాటం ప్రవీణ్, ఎండి శ్రావణ్ దిలీప్,కే పద్మావతి, వై.వరప్రసాద్, సౌందర్య, డాక్టర్ ఎం.శ్రీరామ్, ఎం.గోపాలరావు, ఎం. విజయలక్ష్మి, అఖిల్ కుమార్, శివప్రసాద్, రామారావు, వెంకటేశ్వరి, కుమారి, సత్తిరాజు తదితరులు అభినందించారు.

బాల బాలాజీ స్వామి ఆదాయం రూ.2.58 లక్షలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానమునకు శనివారం వివిధ విభాగాల ద్వారా రూ.2,58,001 ఆదాయం సమకూరిందని సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు ఇందులో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.58,001, నిత్యాన్నదాన ట్రస్ట్ కు రూ.55,783 ఆదాయం సమకూరిందన్నారు. నాలుగువేల మంది యాత్రికులు స్వామి వారిని దర్శనం చేసుకోగా 2,300 మంది యాత్రికులు అన్న ప్రసాదం స్వీకరించారు అన్నారు.

మందేశ్వరస్వామి ఆదాయం రూ.2.05 లక్షలు

ప్రజాశక్తి - కొత్తపేట

మండలంలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం అత్యధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు తైలాభిషేకాలు పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించు కున్నారు. స్వామివారికి తైలాభిషేకములు ద్వారా రూ. 1,70,490, అన్న ప్రసాదం విరాళాలుగారూ.34,815 మొత్తం వెరసి రూ.2,05,305 వచ్చినట్లు ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు తెలిపారు.

ఉగాది అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

కళలను, కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 20 ఏళ్లగార్యాలి గ్రామానికి చెందిన శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ ఉగాది సంబరాలు నిర్వహిస్తున్నారు. అనూస్, భారత్ టాలెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇచ్చే ఉగాది పురస్కారాలు 2025 కు వివిధ కళా సంస్థలు కళాకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఫిజియో థెరపిస్ట్ మోహిత్ శనివారం తెలిపారు. వివరాలను 9866372645కు ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల వాట్సాప్ చేయాలన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం, పటవల శివారు, కొత్తూరు గ్రామ కాపురస్తులు దోనం ఆది సత్యనారాయణ గారి కుమారుడు దోనం విద్యాసాగర్ గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క పాస్‌పోర్టు నెంబరు **S.3805402** ది. 24-07-2018వ తేదీన విశాఖపట్నం వారు జారీ చేసిన పాస్‌పోర్టు నేను ది. 10-02-2025వ తేదీన జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి తాళ్ళరేవు జిరాక్స్ షాపునకు జిరాక్స్ తీసుకొనుటకు వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఈ పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

దోనం విద్యాసాగర్
S/o. ఆది సత్యనారాయణ, డోర్ నెం. 2-166
పటవల శివారు, కొత్తూరు, తాళ్ళరేవు మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9493389169

గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గ్రామాల్లో ఎక్కడబడితే అక్కడ చెత్త లేకుండా పరిశుభ్రతను పాటించాలని ఎంపిడిఒ పిఎస్. రాజ్ కుమార్ సూచించారు. గోపవరంలో నిర్మాణం చేపట్టిన చెత్త నుంచి సంపద కేంద్రాన్ని శనివారం ఎంపిడిఒ పరిశీలించారు. కేంద్రంలో చెత్త నుంచి సంపద ఏ విధంగా చేపట్టాలని అంశంపై ఆయన అవగాహన కల్పించారు. గ్రామాల్లో చెత్త వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలన్నారు. తడి, పొడి చెత్త విధానాన్ని అమలు చేసి ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపిడిఒకోరారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు డి.బాల బాలాజీ,పెట్టా నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ రాజ్ కుమార్

గ్రామపంచాయతి కార్యాలయం, రేపూరు
కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా

ఆర్.ఒ.సి. నెం. 01/2025 **టెండరు ప్రకటన** తేది.22-03-2025

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, రేపూరు గ్రామపంచాయతీ నందు ది. 01-04-2025 నుండి ది. 31-03-2026వ తేదీ వరకు అనగా 1 సంవత్సర కాలము వరకు పనిచేయుటకు టెండర్లు స్వీకరించబడును. ది. 26-03-2025వ తేదీ ఉదయం 11.00 గం॥ల నుండి టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం గం॥ 4.00 లోపు తెరువబడును. కావున ఈక్రింది పోస్టులకు టెండర్లు దాఖలు పరచుకోవలసిందిగా కోరడమైనది. షరతులు మరియు నియమ నిబంధనలు రేపూరు గ్రామపంచాయతీ కార్యాలయము నందు కార్యాలయపు పని వేళల యందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పని పేరు	వ్యక్తుల సంఖ్య	పని కాలము	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణ పోస్టులు	4	2025-2026	రూ. 50/-
2	ట్రాక్టరు డ్రైవరు	1	2025-2026	రూ. 50/-
3	పంపు ఆపరేటరు	1	2025-2026	రూ. 50/-
4	ఎలక్ట్రీషియన్	1	2025-2026	రూ. 50/-
5	పి.వి. సామాన్లు	1	2025-2026	రూ. 50/-
6	ఎలక్ట్రికల్ గూడ్సు	-	2025-2026	రూ. 50/-
7	స్టేషనరీ	-	2025-2026	రూ. 50/-

సం/- **నక్క వీరన్న,** సర్పంచ్
రేపూరు గ్రామపంచాయతి, కాకినాడ రూరల్ మండలం

కోడూరు విజయ ఝాన్సీ, పంచాయతి కార్యదర్శి
రేపూరు గ్రామపంచాయతి, కాకినాడ రూరల్ మండలం

ప్రభుత్వ పాఠశాల భవనం కూల్చివేతపై ఫిర్యాదు

ప్రజాశక్తి - అయినవిల్లి

వెలువలపల్లి గ్రామం లోగల ప్రభుత్వ పాత పాఠశాల భవనాన్ని కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా కూల్చివేశారు. కలప, ఇటుక దొంగిలించి తరలించుకు పోయే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు, స్థానికులు కథనం ప్రకారం వెలువలపల్లి గ్రామంలోని పాత పోస్ట్ ఆఫీస్ వీధిలో పాత పాఠశాల భవనం ఉంది. నూతన పాఠశాల భవనాన్ని నిర్మించిన అనంతరం మండల పరిషత్ నిధులతో పాత పాఠశాల భవనానికి మరమ్మతులు చేశారని అన్నారు. అనంతరం సదరు భవనంలో మధ్యాహ్న భోజన పథకం నిమిత్తం వంటశాల ఏర్పాటుకు నిర్ణయం చేసినట్లు తెలిపారు. అయితే స్థానికుడైన మోత నాగపండు కుటుంబ సభ్యులు పాడి గేదెలను పాఠశాల భవనంలో కట్టి పాఠశాల పరిసరాలను పాడు చేసినట్లు వివరించారు. ఈ విషయమై స్థానిక అధికారులతోపాటు కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి, విద్యాశాఖ అధికారులు తమపరిధికాదని పరస్పరం చెబుతూ సమస్యను పరిష్కరించలేదని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. మోత బాబూరావు, శనివారం దౌర్జన్య పూరితంగా పాఠశాల భవనాన్ని కూల్చివేసినట్లు తెలిపారు. అయినవిల్లి లంక గ్రామానికి చెందిన జెసిబితో ఆపరేటర్ నక్కా సాయికుమార్ ఈ భవనాన్ని ధ్వంసం చేయటంలో నిందితులకు సహకరించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి సిమెంట్ రేకులు, దూలాలు, ఇటుక దొంగిలించి ట్రాక్టర్‌పై తరలించుకుపోయే ప్రయత్నం చేసినట్లు వివరించారు. వీరి కారణంగా సుమారు రూ.అయిదు లక్షల ప్రభుత్వ ఆస్థికి నష్టం వాటిల్లినట్లు తెలిపారు. స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వటంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, లలితాదేవి, ఎస్ఎంసి ఛైర్మన్ దోనిపాటి దుర్గాదేవి ఇతర సభ్యులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎస్ఐ హరికోటిశాస్త్రి ధ్వంసంచేసిన పాఠశాల భవనాన్ని పరిశీలించారు. ఈ విషయమై విచారణ చేసి కేసునమోదు చేస్తామని వివరణ ఇచ్చారు.

వెలవలపల్లిలో కూల్చివేసిన పాత పాఠశాల భవనం

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో : పిఠాపురం
I.P. No. 10/2024

Between:
నామాబుల్లిరావు, S/o. అచ్చారావు, D.No.1-119, P. Donthamuru ...పిటీషనరు

and

పల్లా రాంబాబు మరియు 89 మంది ...రెస్పాండెంట్లు
1) Kassi Lavanya, W/o. Not Known,House wife, P. Donthamuru, Pithapuram Mandal, Kakinada Dist. R-45.
2) Yenuganti Kondala Rao, S/o. Anjaneyulu, Veldurthi, Pithapuram Mandal, Kakinada Dist. R-49.
3) Surneedi Babjee, S/o. Bhaskara Rao, Veldurthi, Pithapuram Mandal, Kakinada Dist. R-67.
4) K.S.N. Murthy, S/o. Not Known, Pithapuram, Pithapuram Mandal, R-77.
5) Malisetti Gopala Krishna, S/o.Not Known, Pithapuram,Pithapuram Mandal,R-78.
6) B. Srinivas, S/o. Not Known,Pithapuram, Pithapuram Mandal, R-79.
7) Kasi Lavanya, W/o. Not Known, Agraharam, Pithapuram. R-80.
8) Gara Apparao, S/o. Not Known, Rajaka veedi, Pithapuram, Pithapuram Mandal,R-81.
9) Bolli Nageswara rao, S/o. Not Known, Near Vishnu Hospital, Pithapuram, Pithapuram Mandal, R-82.
10) Palikila Durga, W/o. Not Known, Drivers Colony,Pithapuram, Pithapuram Mandal, R-83.
11) Kesineedi Suresh, S/o. Naga Bhusham Rao, Dharmavaram, Pithapuram Mandal, R-87.
12) Pilla Srinu, S/o. Not Known, Kakinada Village, Pithapuram Mandal, R-89.

పై నంబరు దావాలో మీరు రెస్పాండెంట్లు అయి ఉన్నారు. పిటీషనరు శ్రీ నామా బుల్లిరావు పై నంబరు వ్యాజ్యము Debtor I.P. గా దాఖలు చేసి తనని ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చెయ్యమని శ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో I.P. 10/2024 గా దాఖలు చేసియున్నారు. సదరు వ్యాజ్యములో రెస్పాండెంట్లు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక పోవుట వలన, కోర్టు వారి అనుమతిని పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా సదరు దావా మీ హాజరు నిమిత్తం ది. 28-3-25 వ తేదీన కు వాయిదా అయి ఉన్నది. కావున పైన పేర్కొన్న మీ అందరూ **ది. 28-3-2025 వ తేదీన ఉదయం 10.30 గంటలకు** శ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో వ్యక్తిగతముగా గాని, వకీలు ద్వారా గాని హాజరయి ఆక్షేపణలుంటే తెలియచేయవలెను. లేని యెడల పై వ్యాజ్యము మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.

పడాల రవి, అడ్వకేట్
పిఠాపురం డో.నెం. 1-5-10, ఎమ్.ఆర్. పేట,
ది.21-03-2025 పిఠాపురం, సెల్: 9848011614

గ్రామపంచాయతి కార్యాలయం, గుడ్డిగూడెం

ఆర్.ఒ.సి. నెం. 15/2024 **షార్టు టెండరు నోటీసు** తేది:22-03-2025

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, గుడ్డిగూడెం గ్రామ పంచాయతీ నందు కాంట్రాక్ట్ పద్ధతిపై ది. 01-4-2025వ తేదీ నుండి 31-3-2026వ తేదీ వరకు వస్తు సేవలు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు ముందుగా ఈ క్రింది షెడ్యూలు నందు చూపిన ధరావతు చెల్లించి సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శికి గాని, వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవచ్చును. ది. 26-03-2025 ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం గం॥ 01.00 వరకు టెండర్లు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 03.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో పంచాయతి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన సిబ్బందిచే సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు మరియు టెండర్ షెడ్యూల్ కొరకు ఆఫీసు పనిచేయు సమయంలో అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	సరఫరా చేయవలసిన సేవలు / వస్తువులు	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	పి.డబ్ల్యు.ఎస్. స్కీం మోటార్ ఆపరేటర్లు-2	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	ఉచితం
2.	పారిశుద్ధ్య కార్మికులు (స్వీపర్లు)-3	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	ఉచితం
3.	గ్రీన్ అంబాసిడర్లు - 3	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	ఉచితం
4.	గ్రీన్ గార్డు - 1	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	ఉచితం
5.	పంచాయతి పారిశుద్ధ్య చెత్త తరలింపు వాహనాలు/	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	రూ.1000/-
	ట్రాక్టర్లు ప్రతీ మంగళవారం, గురు, శనివారాలలో మాత్రమే)		
6.	పంచాయతీకి అవసరమైన ప్రజారోగ్య మందుల సరఫరా	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	రూ.1000/-
7.	ప్రజారోగ్య పనిముట్లు సరఫరా	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	రూ.1000/-
8.	వీధి విద్యుత్ దీపాలు మరియు విడిభాగాలు సరఫరా	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	రూ.1000/-
9.	రక్షిత మంచినీటి సరఫరా విడిభాగాల సరఫరా	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	రూ.1000/-
11.	నీటి సరఫరా క్రొత్త మోటారు పంపుసెట్టు సరఫరా	01-4-2025వ తేదీ నుండి 31-03-2026	రూ.1000/-

సం/- **బి.రత్నం,** పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, గుడ్డిగూడెం, గోపాలపురం మండలం